RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 29 పేజీలు - 04 వెల - 04/- బుధవారం 30 అక్టోబర్ 2024

# ఇద్దరు బిడ్డలూ సమానమే




- జగన్-షర్మిల ఆస్తుల వ్యవహారంపై విజయమ్మ బహిరంగ లేఖ
- రచ్చకెక్కిన జగన్-షర్మిల ఆస్తుల వ్యవహారం
- ఓ తల్లిగా తనకు ఇద్దరు బిడ్డలూ సమానమేనన్న విజయమ్మ
- బిడ్డలకు ఆస్తులు సమానంగా పంచాలన్నది నిజమని వెల్లడి
- ఆస్తుల వృద్ధిలో జగన్ కష్టం ఉందనేది నిజం అని స్పష్టీకరణ

# మరో హామీఅమలుకు శ్రీకారం

ఉచిత గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రారంభం




- దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం కోసం బుకింగ్ షురూ
- ప్రతి 4 నెలలకొక సిలిండర్ చొప్పున ఏటా 3 ఉచిత సిలిండర్ల పంపిణీ
- ఆధార్, రేషన్ కార్డు ఉన్న ప్రతి వినియోగదారుకూ రూ. 851 రాయితీ
- వినియోగదారుడు చెల్లించిన 48 గంటల్లో బ్యాంకు ఖాతాకు నగదు ?

అమరావతి, ఆంధ్రప్రగతి అక్టోబర్ 29: ఏపీలో దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం కోసం బుకింగ్ ప్రారంభమైంది. ప్రతి నాలుగు నెలలకొక సిలిండర్ చొప్పున ఏటా మూడు ఉచిత సిలిండర్లు పంపిణీ చేయనున్నారు. ఆధార్, రేషన్ కార్డు ఉన్న ప్రతి వినియోగదారుకూ రూ. 851 రాయితీ రానుంది. వినియోగదారుడు చెల్లించిన 48 గంటల్లో బ్యాంకు ఖాతాకు నగదు బదిలీ అవుతుంది. నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు మొదటి సిలిండర్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి.

మిగతా 2లో

## సీఎంతో కపిల్ దేవ్ భేటీ.. గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుపై చర్చ!

%భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా చైర్మన్ కపిల్ దేవ్ ఉండవల్లిలో సీఎం చంద్రబాబును ఆయన నివాసంలో మంగళవారం కలిశారు. కపిల్ దేవ్ కి సీఎం చంద్రబాబు సాదర స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ భేటీ సందర్భంగా రాష్ట్రంలో గోల్ఫ్ కోర్స్ క్లబ్ ఏర్పాటుపై పలు అంశాలు చర్చలు జరిపారు.



# ఏపీని ఏ ఐ క్యాపిటల్ చేద్దాం

మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్లతో మంత్రి నారా లోకేశ్ భేటీ

- డిజిటల్ గవర్నెన్స్‌కు సాంకేతిక
- సహకారం అందించాలని విజ్ఞప్తి
- అమరావతిని ఏఐ క్యాపిటల్‌గా
- తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరిన లోకేశ్
- ఒకసారి ఏపీని సందర్శించాల్సిందిగా
- సత్య నాదెళ్లకు లోకేశ్ ఆహ్వానం



ఆంధ్రప్రగతి అక్టోబర్ 29: ప్రపంచ సాఫ్ట్ వేర్ దిగ్గజం, మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్లతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ రెడ్ మండ్ లోని సంస్థ ప్రధాన కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ లో పనిచేసే తెలుగు ఉద్యోగులు లోకేశ్ తో ఫోటోలు దిగారు. ఏపీకి చెందిన సత్య నాదెళ్ల తన అపారమైన మేథస్సుతో అంచెలంచెలుగా ఎదిగి మైక్రోసాఫ్ట్ సీఈఓ స్థాయికి చేరుకున్నారు. సత్య నాదెళ్ల తండ్రి బీఎన్ యుగంధర్ ఉమ్మడి ఏపీలో ఐఏఎస్ అధికారిగా గ్రామీణ ప్రాంత ప్రజల జీవన స్థితిగతులను మార్చేందుకు విశేషంగా కృషిచేశారు.కృత్రిమ మేధ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ లో మంచి పరిజ్ఞానం కలిగిన సత్య నాదెళ్ల 2014 నుంచి మైక్రోసాఫ్ట్ సీఈఓగా ఆ సంస్థ పురోభివృద్ధికి కృషి చేస్తున్నారు. లోకేశ్‌తో భేటీ సందర్భంగా సత్య నాదెళ్ల మాట్లాడుతూ...

మిగతా 2లో

# 70 ఏళ్ల పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్

పథకాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

ఢిల్లీ, బెంగాల్లో అమలు చేయకపోవడంపై విచారం




న్యూఢిల్లీ,ఆంధ్రప్రగతి అక్టోబర్ 29: దేశవ్యాప్తంగా 70 ఏళ్లు పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం అందుబాటులోకి వచ్చింది. 'ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన' కింద తీసుకొచ్చిన ఈ సదుపాయాన్ని ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు. ధన్వంతరి జయంతి, తొమ్మిదో ఆయుర్వేద డే సందర్భంగా ఈ పథకానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, గర్భిణులు, చిన్నారుల వ్యాక్సినేషన్ కోసం ఉద్దేశించిన యూ-విన్ పోర్టల్ ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఆరు కోట్లమంది సీనియర్ సిటిజన్లకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని అంచనా. ఆయుష్మాన్ కార్డు ఉన్న వృద్ధులు కుటుంబ ప్రాతిపదికన ఏటా రూ.5 లక్షల వరకు వైద్య సదుపాయం పొందుతారు.

మిగతా 2లో

# భారీగా డిప్యూటీ కలెక్టర్లను బదిలీ




అమరావతి, ఆంధ్రప్రగతి అక్టోబర్ 29: ఏపీలో భారీగా డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేశారు. 32 మందిని బదిలీచేస్తూ సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏడుగురు డిప్యూటీ కలెక్టర్లను ఏపీ సీఆర్‌డీఏలోకి పోస్టింగ్ ఇచ్చారు. ప్రొటోకాల్ డైరెక్టర్‌గా టి.మోహన్‌రావును నియమించారు. ఏపీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పి.రచనకు పోస్టింగ్ ఇచ్చారు. శ్రీకాళహస్తి దేవాలయం ఈవోగా బాపిరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఏపీ శిల్పారామం సొసైటీ సీఈవోగా వి.స్వామినాయుడిని నియమించారు. సీసీఎల్ఏ సహాయ కార్యదర్శిగా డి.లక్ష్మారెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

# జగన్ పాలన వెలుగొండ ప్రాజెక్టుకు శాపం

రూ. 3,518 కోట్ల బడ్జెట్ కేటాయించి కేవలం రూ.170 కోట్లు ఖర్చు

జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రగతి అక్టోబర్ 29: 2014-19లో గత తెలుగుదేశం పాలనలో వెలుగొండ ప్రాజెక్టుకు రూ. 1373 కోట్లు కేటాయించి,1319 కోట్లు ఖర్చు చేశామని, గత అయిదేళ్ళ జగన్ పాలనలో రూ. 3,518 కోట్ల బడ్జెట్ కేటాయించి, కేవలం రూ.170 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. మంగళవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. జగన్ పాలన వెలిగొండ ప్రాజెక్టుకు శాపంగా మారిందని, టన్నెల్స్, ఫీడర్ కెనాల్, రిజర్వాయర్ పనులు, నిర్వాసితులకు 880 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా, ఒక రూపాయి కూడా జగన్ ఇవ్వలేదని మండిపడ్డారు.

మిగతా 2లో

# ఇడుపులపాయలో తండ్రి సమాధి వద్ద జగన్ నివాళులు

ఇడుపులపాయ వచ్చిన జగన్

ఘనస్వాగతం పలికిన పార్టీ శ్రేణులు

పులివెందులలో మూడ్రోజుల పాటు

ఉండనున్న మాజీ సీఎం



# ఇద్దరు బిడ్డలూ సమానమే

అమరావతి, ఆంధ్రప్రగతి అక్టోబర్ 29:
జగన్-షర్మిల ఆస్తుల వ్యవహారం తీవ్ర వివాదం రూపుదాల్చిన నేపథ్యంలో, వారి తల్లి వైఎస్ విజయమ్మ బహిరంగ లేఖ రాశారు. ఓ తల్లిగా తనకు ఇద్దరు బిడ్డలూ సమానమేనని స్పష్టం చేశారు. ఆస్తులు కూడా ఇద్దరికీ సమానం అనేది నిజం అని ఉద్ఘాటించారు. అంతేకాదు, నలుగురు చిన్న బిడ్డలకు ఆస్తులు సమానంగా పంచాలన్న వైఎస్ ఆజ్ఞ కూడా నిజం అని విజయమ్మ పేర్కొన్నారు.

"ఆస్తులు వృద్ధిలోకి తీసుకురావడంలో జగన్ కష్టం ఉందనేది నిజం. అన్ని ఆస్తులు కుటుంబ ఆస్తులే అన్నది నిజం. కుటుంబ ఆస్తులను సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నది కూడా నిజం. నాన్నా... నీ తర్వాత ఈ లోకంలో పాప (షర్మిల) మేలు కోరే వారిలో నేను మొదటి వాడిని అని ఈ మేరకు వైఎస్ చివరి రోజుల్లో జగన్ ఆయనకు మాట ఇచ్చారు. ఈ నిజం 'నాలో నాతో వైఎస్ఆర్' పుస్తకంలో ఎప్పుడో రాశాను.

రాజశేఖర్ రెడ్డి గారు బతికి ఉండగా ఆస్తులు పంచలేదు... అప్పుడు అవన్నీ కుటుంబ ఆస్తులే. ఆయన బతికి ఉన్న రోజుల్లో ఆస్తులను ఒక్కొక్కరు చూసుకున్నారు. ఆస్తులు పంపకం చేద్దాం అనుకునే సరికి ఆయన ప్రమాదంలో చనిపోయారు. ఈ విషయాలన్నీ తెలిసి కూడా విజయసాయిరెడ్డి అవాస్తవాలు మాట్లాడారు.

రాజశేఖర్ రెడ్డి గారు మరణించాక పదేళ్ల పాటు జగన్, షర్మిల కలిసే ఉన్నారు. ఇక, డివిడెండ్ రూపంలో జగన్ వాటా తీసుకున్నాడు. షర్మిల వాటా కింద జగన్ రూ.200 కోట్లు ఇచ్చాడు. ఒప్పందం ప్రకారం జగన్ కు 60 శాతం, షర్మిలకు 40 శాతం అయితే... ఎంవోయూకి ముందు వరకు సగం సగం డివిడెండ్ తీసుకునేవారు. వీటన్నింటికీ అప్పుడు, ఇప్పుడు నేనే సాక్షి.

"2019లో జగన్ విడిపోదాం అంటూ ఇజ్రాయెల్ లో ఓ ప్రతిపాదన చేశాడు. సీఎం అయిన రెండు నెలల తర్వాత ఈ ప్రతిపాదన చేశాడు. పిల్లలు పెరిగారు... నాకు అల్లుళ్లు వస్తారు... నీకు అల్లుడు, కోడలు వస్తారు... మనం కలిసున్నట్టు వాళ్లు కలిసి ఉండకపోవచ్చు... అందుకే విడిపోదాం అన్నాడు. దాంతో ఆస్తుల పరంగా కుటుంబం విడిపోవాలన్న నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది.

ఆ తర్వాత నా సమక్షంలో జగన్ కు అవి, షర్మిలకు ఇవి అంటూ ఎంవోయూ రాసుకోవడం జరిగింది. జగన్ నోటితో చెప్పి, జగన్ చేత్తో రాసిన ఎంవోయూ అది. పాప (షర్మిల)కు హక్కు ఉంది కాబట్టే రూ.200 కోట్ల డివిడెండ్ ఇచ్చారు... పాపకు హక్కు ఉంది కాబట్టే ఎంవోయూ రాసుకున్నారు. ఎంవోయూ ప్రకారం పాపకు జగన్ ఇవ్వాల్సిన ఆస్తులు గిఫ్ట్ గా ఇస్తున్నవి కావు... జగన్ తన బాధ్యత ప్రకారం ఇస్తున్నవి.

రాజకీయాల్లో పాప జగన్ చెప్పినట్టే చేసింది. జగన్ అధికారంలోకి రావడంలో షర్మిల కృషి ఎంతో ఉంది. రాజశేఖర్ రెడ్డి గారు బతికుంటే ఈ ఆస్తుల గొడవ ఉండేది కాదు ఇప్పుడు నేను చెప్పినవన్నీ వాస్తవాలు. ఇది వాళ్లిద్దరి సమస్య... వాళ్లిద్దరే పరిష్కరించుకుంటారు" అని విజయమ్మ తన లేఖలో స్పష్టం చేశారు.

"రాజశేఖర్ రెడ్డి గారు బతికుండగానే ఆస్తులు పంచారన్నది పూర్తిగా తప్పు. అది ముమ్మాటికీ ఆస్తుల పంపకం కాదు. నాడు రాజశేఖర్ రెడ్డి గారు చేసింది ఆస్తుల పంపకం కాదు... కొన్ని ఆస్తులను ఇద్దరు బిడ్డల పేరు మీద పెట్టారు. విజయసాయిరెడ్డి అప్పుడు ఆడిటర్ గా ఉన్నారు కదా... ఆయనకు ఈ విషయాలు తెలియవా? ముఖ్యంగా... వైవీ సుబ్బారెడ్డి మా ఇంటి బంధువుగా ఎంవోయూపై సాక్షి సంతకం చేశారు" అని విజయమ్మ తన లేఖలో పేర్కొన్నారు.

ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే మనసుకు చాలా బాధ కలుగుతోందని తెలిపారు. నా కుటుంబానికి ఏ దిష్టి తగిలిందో అర్థం కావడంలేదని విచారం వ్యక్తం చేశారు. జరగకూడనివన్నీ తన కళ్ల ముందే జరిగిపోతున్నాయని, వాటిని అడ్డుకోలేని నిస్సహాయురాలిగా మిగిలిపోయానని విజయమ్మ ఆవేదన వెలిబుచ్చారు.

"మా కుటుంబం గురించి ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు మాట్లాడుతున్నారు. ఆస్తుల వ్యవహారంలో నేను ఇలా అందరి ముందుకు రాకూడదనే అనుకున్నాను. కానీ, ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు మాట్లాడుతున్నారు. తెలిసీ తెలియ కొంత... తెలియకుండా కొంత మాట్లాడుతున్నారు. ఇవి కొనసాగరాదు... నా పిల్లలకే కాదు, రాష్ట్రానికి కూడా ఇది మంచిది కాదు. రాజశేఖర్ రెడ్డి గారు... నేను, మా పిల్లలు ఎంతో సంతోషంగా ఉండేవాళ్లం. ఇంటి గుట్టు వ్యాధి రట్టు అంటారు. మీ అందరికీ మీ ఆడబిడ్డగా రెండు చేతులు ఎత్తి మనవి చేసుకుంటున్నాను. మా కుటుంబం గురించి, మా పిల్లల గురించి తక్కువ చేసి మాట్లాడొద్దు" అని విజయమ్మ విజ్ఞప్తి చేశారు.

# ఏపీని ఏ ఐ క్యాపిటల్ చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)
మైక్రోసాఫ్ట్ సంస్థ సాఫ్ట్‌వేర్, క్లౌడ్ కంప్యూటింగ్, ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీలో గ్లోబల్ లీడర్ గా ఉందని అన్నారు. అక్టోబర్ 2024 నాటికి మైక్రోసాఫ్ట్ 3.1 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ క్యాప్ కలిగి ఉండి, ప్రపంచంలోని అత్యంత విలువైన కంపెనీల్లో ఒకటిగా ఉందన్నారు. 2023 ఆర్థిక సంవత్సరంలో మైక్రోసాఫ్ట్ దాని క్లౌడ్ సేవలు, ఏఐ-డ్రైవెన్ సొల్యూషన్ రంగంలో బలమైన వృద్ధితో 211.9 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించిందని తెలిపారు.

**ఐటీ హబ్‌లకు సహకారం అందించండి..**

మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో హైదరాబాద్ నగరం ఐటీ హబ్‌గా రూపుదిద్దుకుందని, ప్రస్తుతం 4వ సారి సీఎంగా బాధ్యతలు చేపట్టిన బాబు ఏపీని టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఐటీ హబ్‌లు, ఇన్నోవేషన్ పార్కులను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఈ హబ్‌లను ప్రపంచ స్థాయి సాంకేతిక కేంద్రాలుగా తీర్చిదిద్దడంలో మైక్రోసాఫ్ట్ సహకారం అవసరం అని పేర్కొన్నారు. క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డేటా సెంటర్‌ల ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్ ప్రపంచస్థాయి సంస్థలకు ప్రాంతీయ కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నాయన్నారు. అటువంటి పెట్టుబడులకు అనుకూలమైన విధానాలు, భూమి తమ వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. క్లౌడ్ సేవల్లో మైక్రోసాఫ్ట్ నాయకత్వంతో కలిసి మేము అత్యాధునిక సాంకేతిక పర్యావరణ వ్యవస్థను నిర్మించాలని భావిస్తున్నామని అందుకు సహకరించాల్సిందిగా సత్య నాదెళ్లకు మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

ఏపీ అత్యుత్తమ ఐటీ, ఇంజనీరింగ్ ప్రతిభావంతులను తయారుచేసే బలమైన విద్యా వ్యవస్థను కలిగి ఉందని లోకేశ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు ఐటీ నిపుణులు ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా గణనీయమైన సేవలు అందిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఏపీలో ఐటీ, ఇంజనీరింగ్ టాలెంట్ పై దృష్టి సారించాల్సిందిగా సత్య నాదెళ్లను కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వ్యవసాయం వెన్నెముకగా పేర్కొన్నారు. అందుకే అగ్రిటెక్ కు ఏఐని అనుసంధానించడం వల్ల రాష్ట్ర వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయన్నారు.

దీనికోసం మైక్రోసాఫ్ట్ సాంకేతిక నైపుణ్యంతో ఉత్పాదకతను పెంచే వ్యవసాయ విధానాలను అభివృద్ధి చేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా స్ట్రీమ్‌లైన్డ్ అప్రూవల్స్, ఫాస్ట్-ట్రాక్ ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్, ప్రో-బిజినెస్ పాలసీలతో ఆంధ్రప్రదేశ్ వ్యాపార, వాణిజ్యరంగాలకు వేగవంతమైన సేవలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఏపీలో సిద్ధంగా ఉన్న మౌలిక సదుపాయాలు, డిజిటల్ గవర్నెన్స్ వ్యూహాత్మక లాజిస్టిక్ లకు అనువుగా ఉంటాయని తెలిపారు. దీనికి బలమైన పర్యావరణ వ్యవస్థ మద్దతుగా నిలుస్తుందన్నారు. క్లౌడ్-ఆధారిత ప్లాట్‌ఫాంలను అమలు చేయడం, డేటా అనలిటిక్స్ కోసం ఏఐని ఉపయోగించడం, సైబర్ సెక్యూరిటీని మెరుగుపరచడం వంటి స్మార్ట్ సిటీ కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి ఏపీ ప్రభుత్వం అనుసరించే డిజిటల్ గవర్నెన్స్ విధానాలకు మైక్రో సాఫ్ట్ సహకారం కావాలని సత్య నాదెళ్లతో అన్నారు. ఏఐ ప్రాజెక్టులకు అనువుగా ఉన్న అమరావతిని ఏఐ క్యాపిటల్ గా తయారు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అమరావతిలో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నట్టు తెలియజేశారు.

చంద్రబాబు నేతృత్వంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, డైనమిక్ టెక్ పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వ్యూహాత్మక భాగస్వామ్యం, ఆవిష్కరణల కోసం ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాల్సిందిగా కోరారు. ఏపీలో నెలకొన్న మౌలిక సదుపాయాలు, సాంకేతిక పర్యావరణ వ్యవస్థను ఒకసారి రాష్ట్రానికి వచ్చి పరిశీలించాల్సిందిగా మైక్రోసాఫ్ట్ సీఈఓను మంత్రి లోకేశ్ ఆహ్వానించారు. ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలను పరిశీలించాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి ప్రణాళికల్లో అధునాతన సాంకేతికను ఏకీకృతం చేయడానికి భాగస్వామ్యం వహించాల్సిందిగా సత్య నాదెళ్లను కోరారు. ఏపీలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ రంగాల అభివృద్ధికి సహకరిస్తామని సత్య నాదెళ్ల హామీ ఇచ్చారు. ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృంద సభ్యులు కార్తికేయ మిశ్రా, సాయికాంత్ వర్మ పాల్గొన్నారు.


## ఏపీలో మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయి

**: మానవ హక్కుల కమిషన్ కు వైసీపీ వినతిపత్రం**

**ఢిల్లీ వెళ్లిన వైసీపీ బృందం**

**ఎన్ హెచ్ఆర్ సీ, ఎన్ డబ్ల్యూసీలకు విజ్ఞాపన**


**ఏపీలో పరిస్థితుల పట్ల జోక్యం చేసుకోవాలని వినతి**



న్యూఢిల్లీ,ఆంధ్రప్రగతి అక్టోబర్ 29:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయంటూ వైసీపీ నేతలు నేడు జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్ఆర్ సీ)కి వినతిపత్రం సమర్పించారు. ఎంపీ గుమ్మడి తనూజా రాణి నేతృత్వంలోని వైసీపీ బృందం ఇవాళ ఢిల్లీలో జాతీయ మానవ హక్కుల సంఘం, జాతీయ మహిళా కమిషన్ (ఎన్ డబ్ల్యూసీ)ను కలిసింది. ఏపీలో మహిళలు, అమ్మాయిలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న నేరాల సంఖ్య అంతకంతకు పెరుగుతోందని వైసీపీ నేతలు తెలిపారు. తక్షణమే ఎన్ హెచ్ఆర్ సీ, ఎన్ డబ్ల్యూసీ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలపై అత్యాచారాలు, హత్యలు వంటి ఘటనలు 77 జరిగాయని ఆరోపించారు. రాష్ట్రంలో హింసాత్మక పరిస్థితులతో మహిళలు అభద్రతాభావానికి గురవుతున్నారని వైసీపీ బృందం వివరించింది. వైసీపీ బృందంలో ఎంపీ తనూజా రాణితో పాటు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, వైసీపీ మహిళ విభాగం అధ్యక్షురాలు వరుదు కల్యాణి, మాజీ ఎంపీలు గొడ్డేటి మాధవి, చింతా అనురాధ ఉన్నారు.

## మంగళగిరి ఎయిమ్స్ లో డ్రోన్ సేవలు ప్రారంభించిన ప్రధాని మోదీ

**ఢిల్లీ నుంచి వర్చువల్ గా డ్రోన్ సేవలకు శ్రీకారం**




అమరావతి, ఆంధ్రప్రగతి అక్టోబర్ 29:
ప్రధాని నరేంద్ర మోదీ నేడు మంగళగిరిలోని ఆలిండియా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో డ్రోన్ సేవలను ప్రారంభించారు. ఢిల్లీ నుంచి వర్చువల్ విధానంలో ఆయన డ్రోన్ సేవలు ప్రారంభిస్తూ బటన్ నొక్కారు. ఇదే కాకుండా, దేశంలోని మరో 10 ఎయిమ్స్ కేంద్రాల్లోనూ డ్రోన్ సేవలను ప్రధాని వర్చువల్ గా ప్రారంభించారు. బిలాస్ పూర్, రిషికేశ్, బీబీనగర్ (తెలంగాణ), గువాహటి, భోపాల్, జోధ్ పూర్, పాట్నా, రాయ్ బరేలీ, ఇంఫాల్, రాయ్ పూర్ ఎయిమ్స్ కేంద్రాల్లోనూ ఇవాళ డ్రోన్లను ప్రయోగాత్మకంగా పరిశీలించారు.
ఈ క్రమంలో, మంగళగిరి ఎయిమ్స్ నుంచి నూతక్కి పీహెచ్ సీ (ప్రజా ఆరోగ్య కేంద్రం) వరకు డ్రోన్ ను పంపారు. పీహెచ్ సీలో ఓ మహిళకు చెందిన బ్లడ్ శాంపిల్ తో డ్రోన్ ఎయిమ్స్ కు తిరిగొచ్చింది. మంగళగిరి ఎయిమ్స్ నుంచి నూతక్కి పీహెచ్ సీకి 12 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈ దూరాన్ని డ్రోన్ 9 నిమిషాల్లో ప్రయాణించింది. రోగులకు మెరుగైన వైద్య సేవలు, బ్లడ్ శాంపిల్స్ సేకరణలో డ్రోన్ల వినియోగంపై ఈ మేరకు ప్రయోగాత్మకంగా పరిశీలించారు.

## జగన్ పాలన వెలుగొండ ప్రాజెక్టుకు శాపం

(మొదటి పేజీ తరువాయి)
ఎన్నికల ముందు వెలుగొండ జాతికి అంకితం అనడం, జగన్ మార్క్ మోసం.. దగా అని దుయ్యబట్టారు. నిర్వాసితులను హౌస్ అరెస్ట్ చేసి జగన్ వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభించారని, రెండో టన్నెల్‌లో తవ్విన రెండు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని మొదటి టన్నెల్ చివర భాగాన పోశారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రెండో టన్నెల్ 12వ కిలో మీటర్ దగ్గర మూడేళ్ళ క్రితమే టన్నెల్ బోరింగ్ మెషిన్ పాడై ఉంటే దానిని ఎందుకు బయటకు తీయలేకపోయారని ప్రశ్నించారు. ఏ ప్రాజెక్టుకు వెళ్ళినా జగన్ విధ్వంసమే కనిపిస్తోందన్నారు. కాగా రెండు దశల్లో వెలుగొండ ప్రాజెక్టును వెనువెంటనే పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. ఫేజ్-1లో హెడ్ వర్క్స్, రెండు టన్నెల్స్, ఫీడర్ ఛానెల్, రిజర్వాయర్, రెగ్యులేటర్ వంటి నిలిచినపోయిన పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నాటికి 1.19 లక్షల ఎకరాలకు నీళ్ళు అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. వెలిగొండ పూర్తయితే నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, తాను అధికారంలోకి వస్తే ఏడాదిలోగా వెలుగొండ పూర్తి చేస్తానన్న జగన్ ఐదేళ్లపాటు ఏం చేశారని ప్రశ్నించారు. ప్రాజెక్టు పనులు పూర్తి చేయకుండా, పరిహారం ఇవ్వకుండా ప్రారంభోత్సవం చేసి జిల్లా ప్రజల్ని జగన్ మోసం చేశారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 2014 -19 లోనే మెజార్టీ పనులు పూర్తి చేశామని, జగన్ అధికారంలోకి వచ్చాక ఎక్కడ పనులు అక్కడే ఆగిపోయాయని విమర్శించారు. 'వెలిగొండ ప్రారంభించింది సీఎం చంద్రబాబు నాయుడే.. పూర్తి చేసేది చంద్రబాబు నాయుడే' అని అన్నారు. త్వరితగతిన వెలిగొండ పూర్తిచేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని, ప్రకాశం జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు.

## 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్




(మొదటి పేజీ తరువాయి)
దీనికింద దరఖాస్తు చేసుకున్న వృద్ధులకు కొత్త కార్డులు అందిస్తారు. ఇప్పటికే ఆయుష్మాన్‌భారత్ పరిధిలో ఉన్న వృద్ధులకు ఇప్పుడు రూ.5 లక్షల అదనపు కవరేజీ లభిస్తుంది. కుటుంబంలో 70 ఏళ్లపైబడిన వారు ఇద్దరు ఉంటే వారికి సగం, సగం ప్రయోజనం వర్తిస్తుంది. ప్రైవేటు వైద్యఆరోగ్య బీమా, కార్మిక రాజ్య బీమా కింద ప్రయోజనం పొందుతున్నవారూ ఈ రూ.5 లక్షల ప్రయోజనం పొందొచ్చు. పథకంలో లబ్ది పొందేందుకు పీఎంజేఏవై
పోర్టల్ లేదా ఆయుష్మాన్ యాప్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆయుష్మాన్ కార్డు సిద్ధమైన తర్వాత అధికారిక ఆమోదం లభించిన వెంటనే బీమా కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆధార్‌లో నమోదైన వయసు ఆధారంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..రాజకీయ ప్రయోజనాలను ఆశించే ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ ను ఢిల్లీ , పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని అన్నారు. ఢిల్లీ, పశ్చిమబెంగాల్‌లో 70 ఏళు దాటిన వారికి సేవలందించ లేకపోతున్నందుకు వారికి తాను క్షమాపణలు చెప్పుకుంటున్నానని అన్నారు. ఆయుష్మాన్ యోజనలో ఆ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు చేరలేదనీ, రాజకీయ వృత్తికి సంబంధించిన అడ్డుగోడల కారణంగా వారికి తాను సేవ చేయలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ప్రజల ప్రయోజనాలను రాజకీయాల కోసం పణంగా పెట్టడం మానవత్వం అనిపించుకోదని హితవు పలికారు. వైద్య చికిత్స కోసం ఇళ్లు, భూములు, నగలు అమ్ముకున్న సందర్భాలు గతంలో చాలానే ఉండేవని, తీవ్రమైన వ్యాధుల విషయంలో అయితే చికిత్సకు అయ్యే ఖర్చు వింటేనే పేద ప్రజలు వణికిపోయే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. పేద ప్రజలను వైద్యం చేయించుకోలేని నిస్సహాయత నుంచి బయటకు తీసుకురావాలనే ఆలోచన నుంచే ఆయుష్మాన్ బారత్ పథకం పుట్టిందని చెప్పారు.

## ఇడుపులపాయలో తండ్రి సమాధి వద్ద జగన్ నివాళులు



కడప ఆంధ్రప్రగతి అక్టోబర్ 29:
వైసీపీ అధినేత జగన్ ఇవాళ బెంగళూరు నుంచి కడప జిల్లా ఇడుపులపాయ వచ్చారు. పార్టీ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికాయి. జగన్ ఇడుపులపాయలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. తండ్రి విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం పులివెందుల బయల్దేరి వెళ్లారు. జగన్ తన సొంత నియోజకవర్గం పులివెందులలో మూడ్రోజుల పాటు కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటారు. జగన్ ఇడుపులపాయ పర్యటనకు సంబంధించిన ఫొటోలను మాజీ మంత్రి విడదల రజని సోషల్ మీడియాలో పంచుకున్నారు.

## సీఎంతో కపిల్ దేవ్ భేటీ..

**గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుపై చర్చ!**

(మొదటి పేజీ తరువాయి)

కపిల్ దేవ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో క్రికెట్, గోల్ఫ్ గేమ్స్ కు సంబంధించిన పలు అంశాలతో పాటు వాటి అభివృద్ధికి సంబంధించిన సూచనలపై చర్చించారు. వాటిపై సీఎం చంద్రబాబు కూడా సానుకూలంగా స్పందించారు. అమరావతిలో అంతర్జాతీయ గోల్ఫ్ కోర్స్ క్లబ్, అనంతపురం, వైజాగ్‌లలో ప్రీమియర్ గోల్ఫ్ కోర్స్ క్లబ్‌లను ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించి, ఆంధ్రప్రదేశ్ క్రీడా రంగాన్ని విస్తరించాలని అన్నారు.విదేశాల్లో బాగా ప్రాచుర్యం పొందిన గోల్ఫ్ ఇప్పుడిప్పుడే మన దేశంలో ప్రాచుర్యం సంపాదించుకుంటుందని%ౌ%. క్రికెట్ తర్వాత అంత ఖరీదైన క్రీడ గోల్ఫ్ అని పేర్కొన్నారు. గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా చైర్మన్ కపిల్ దేవ్ త్వరలో ఐపీఎల్ తరహాలోనే%ౌ% గోల్ఫ్ ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించబోతున్నట్టు తెలిపారు. గోల్ఫ్ ప్రీమియర్ లీగ్‌లో ఏపీ నుంచి ఒక జట్టు ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపాడు.

# జాతీయస్థాయి చదరంగ పోటీలకు ఎంపికైన నంద్యాల జిల్లా క్రీడాకారులు



ఆంధ్ర ప్రగతి కర్నూలు అక్టోబర్29: కర్నూల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చదరంగం పోటీల్లో 19 సంవత్సరాల బాలుర విభాగంలో ఆళ్లగడ్డ కు చెందిన మామిళ్ళ యుగంధర్ నాలుగవ స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.అదేవిధంగా బాపట్ల లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి చదరంగ పోటీలలో 17 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో నంద్యాల పట్టణానికి చెందిన హర్షవర్ధనాచారి మూడవ స్థానం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు.జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవికృష్ణ,రామసుబ్బారెడ్డి అభినందించి జాతీయస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరచాలని శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజాస్వామ్యానికి ఆద్యుడు దశరధుడు.

## -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.



ఆంధ్ర ప్రగతి దొర్నిపాడు అక్టోబర్ 29: ప్రజాస్వామ్యానికి ఆద్యుడు దశరథ మహారాజని, ప్రజల యొక్క ఆకాంక్ష మేరకే శ్రీరాముడిని పట్టాభిషిక్తుడిని చేయ సంకల్పించిన ప్రజాస్వామ్య వాది దశరథమహారాజని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో దొర్నిపాడు మండలం, భాగ్యనగరం గ్రామంలో వెలసిన శ్రీ రామాలయం నందు ఏర్పాటు చేసిన నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల ప్రారంభోత్సవ సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. శ్రీమద్రామాయణం ఉన్నంత వరకే ఈ ప్రపంచం ఆదర్శవంతమైన జీవన మార్గాన్ని అవలంబిస్తుందని వారు అన్నారు. కార్యక్రమంలో వి. రామ సుబ్బారెడ్డి ప్రవచనం చేశారు. ఈ కార్యక్రమంలో తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు టి. వి. వీరాంజనేయ రావు, ఆలయ ధర్మకర్త వీరగంధం బ్రహ్మయ్య, గోపాల కృష్ణయ్య, భాష, నరసింహ, వేణు గోపాల్ రెడ్డితో పాటు భజన మండలి సభ్యులు, భక్తి సమాజం సభ్యులు పాల్గొన్నారు.

# అవుకుమెట్ట మినరల్ వాటర్ ప్లాంట్ ను పరిశీలించిన మంత్రి బీసీ





ఆంధ్ర ప్రగతి బనగానపల్లె, అక్టోబర్ 29:రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చొరవతో అవుకు మెట్ట మినరల్ వాటర్ ప్లాంట్ కు మోక్షం కలిగింది. మంగళవారం బనగానపల్లె పట్టణంలోని అవుకు మెట్టలో నిరుపయోగంగా మారిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంత్రి పరిశీలించారు.బనగానపల్లె పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే సంకల్పంతో గతంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్వీయ సౌజన్యంతో ఈ ప్లాంట్ ను నిర్మించడం జరిగింది. అయితే ఈ వాటర్ ప్లాంట్ వైసీపీ పాలకుల కక్ష పూరిత రాజకీయాలతో నాడు నిరుపయోగంగా మారిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ వాటర్ ప్లాంట్ పునరుద్ధరణకు అవసరమైన మరమ్మతులు చేసి తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే వాటర్ ప్లాంట్ సమీపంలో ఉన్న డ్రైనేజీ కాల్వను పరిశుభ్రంగా ఉంచాలని స్థానిక అధికారులకు మంత్రి సూచించారు.

# మంత్రి బీసీకి 30 లక్షల చెక్కు అందించిన ఆర్ అండ్ బి అధికారులు.




ఆంధ్ర ప్రగతి బనగానపల్లె, అక్టోబర్ 29: విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 30 లక్షల చెక్కును రాష్ట్ర రోడ్లు %ం% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి నంద్యాల మ్యుటువల్లి ఎయిడెడ్ కో – ఆపరేటివ్ డిస్ట్రిక్ట్ ఫెడరేషన్ (జిల్లా మహిళా సమాఖ్య) అందజేసింది. మంగళవారం నంద్యాల జిల్లా బనగానపల్లెలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని, డీఆర్డీఎ పీడీ శ్రీధర్ రెడ్డి, ఎపీఎం శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం డ్వాక్రా మహిళా సంఘాల తరపున సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ. 30 లక్షల చెక్కును వారు అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయనిధి కోసం రూ. 30 లక్షలు చెక్కును అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్న డ్వాక్రా మహిళా సంఘాలను, జిల్లా మహిళా సమాఖ్య అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. వరదలు, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అందరూ స్వచ్ఛందంగా కదిలి వచ్చి.. బాధితులను ఆదుకోవడం అభినందనీయమని మంత్రి తెలిపారు.

# బడాబాబుల కు ఒక న్యాయం... పేదవారికి ఒక న్యాయమా.?

## -మునిసిపల్ కౌన్సిల్ ఆమోదం.. ఇది ప్రపంచ వింత పోకడ.

## - లలిత నగర్ రహదారి స్థలాన్ని కుదించడానికి ఖండిస్తున్నాం.

## - మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 29: నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ లో లలితానగర్ లో ప్రభుత్వ స్థలం కుదింపును మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి తీవ్రంగా ఖండించారు.తులసివనం లో భూమా కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో కౌన్సిల్ సభ్యులు,అధికారులపైతీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ లో లలితా నగర్ లో ప్రవేటు వ్యక్తులకు మున్సిపల్ స్థలం కుదించడంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.కౌన్సిల్ లో వైసిపి సభ్యులు అధికంగా ఉండడంతో ప్రభుత్వ స్థలాన్ని ప్రవేటు వ్యక్తులకు కుదించడం ప్రపంచంలోని వింతలో కౌన్సిల్ ఆమోదం ఒక వింత అని ఆరోపించారు.తెలుగుదేశం ప్రభుత్వం హయంలో 80 అడుగుల రోడ్డు ఉన్న సమయంలో నిర్మాణాలు చేపట్టే సమయంలో అభ్యంతరం చెప్పడంతో అప్పట్లో నిలిపివేసిన విషయాన్ని గుర్తుచేశారు. మాస్టర్ ప్లాన్ లో ఉన్న 80 అడుగుల రోడ్డును 60 అడుగుల నుంచి ఇప్పుడు 30 అడుగులకు కుదించడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అభివృద్ధికి ఆటంకం కాదని అన్నారు. గతంలో ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని రోడ్డు వెడల్పు చేసి సమయంలో బాధితులకు నష్టపరిహారం చెల్లించి రోడ్డు వెడల్పు చేశామని అన్నారు. ప్రస్తుతం ఫుట్ పాత్ పై వ్యాపారాలు చేసుకునే వారికి ఒక న్యాయం,ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్న బడా బాబులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు.ప్రభుత్వ స్థలాన్ని ప్రవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తుంటే జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. న్యాయపోరాటం చేస్తామని,ఉన్నతాది అధికారుల దృష్టికి తీసుకొని వెళతానని అన్నారు. ఈ స్థలం కుదించడంలో డబ్బులు చేతులు మారాయో, ఎందుకు కౌన్సిల్ లో ఆమోదం చేశారో విచారణ జరగాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం ఆ స్థలం 30 అడుగులు ఉందో ఇంకా తక్కువ ఉందో పరిశీలిస్తానని అన్నారు.పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో 30 అడుగులకు తక్కువ ఉన్న ప్రాంతాల్లో అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టే అధికారులు ఈ కుదింపు ఎలా సాధ్యం అని ప్రశ్నించారు.ఎక్కడైనా క్రింది నుంచి పైకి వెళతారు కానీ విచిత్రంగా పై నుంచి క్రిందికి దిగి కౌన్సిల్ ఆమోదం చేస్తున్నా కౌన్సిల్ సభ్యులు ఎందుకు ప్రశ్నించకపోయారో అర్థం అవుతోందని అన్నారు. పట్టణ అభివృద్ధి కోసం ఫుట్ పాత్ లపై ఆక్రమణలు తొలగిస్తున్నామని చెప్పే కమిషనర్ రేపు ఆక్రమణలు తొలగించడానికి జేసిబి లు ఎలా తీసుకొని వెళతారు అని ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు ఎంత దూరం అయినా వెళతానని పేర్కొన్నారు.టిడిపి ఫ్లోర్ లీడర్ మహబూబ్ వలి మాట్లాడుతూ 30 అడుగులు కూడా లేదని, నిర్మాణాలు చేపడుతున్నా మున్సిపల్ అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు.స్థలంలో సూత్రధారులు, పాత్రధారులు అన్ని విషయాలు త్వరలో బహిర్గతం చేస్తామని అన్నారు. మాబు వలీ, భాస్కర్ రెడ్డి, నజీరా తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం నందు ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 29: స్థానిక నంద్యాల పట్టణంలోని "శ్రీ సీతారామలక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి" దేవస్థానం నందు ఘనంగా నిర్వహించిన ధన్వంతరి జయంతి వేడుకలు. శ్రీ సీతారామ లక్ష్మణ హనుమాన్ సమేత త్యాగరాజస్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఊడు మల్పురం మల్లుగాళ్ల సుబ్బరాయుడు, ఊడుమాల్పురం మళ్ళుగాళ్ల విజయలక్ష్మి వారి ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి సందర్భంగా ధన్వంతరి స్వామికి అభిషేకం, అర్చనలు, హెూమ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లుగాళ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ ధన్వంతరి గురించి ఇప్పటితరంలో చాలా మందికి తెలియదని, ఈ ధన్వంతరి ప్రస్తావన మన ప్రాచీన గ్రంథాల్లో, ధార్మిక ప్రచారాల్లో, వ్యావహారిక కథలతో పాటు అనేక సందర్భాల్లో వినిపిస్తుంది. హిందూ మత విశ్వాసాల ప్రకారం, ధన్వంతరి అంటే ఆరోగ్య దేవత. సాగర మథనం తర్వాత ధన్వంతరి స్వామి ఒక చేతిలో అమృత భాండాన్ని, మరో చేతిలో శంఖాన్ని, ఇంకో చేతిలో చక్రాన్ని, ఇంకో చేతిలో జలౌకా ధరించి దర్శనమిచ్చినట్లు పురాణాలలో పేర్కొనబడింది. పురాణాల ప్రకారం, దేవతలు, రాక్షసులు సాగర మథనం చేస్తున్నప్పుడు త్రయోదశి రోజున విష్ణువు ధన్వంతరి అవతారంలో అమృత కలశాన్ని పట్టుకుని కనిపించాడు. అదే రోజున ధన్వంతరి పుట్టినరోజుగా భావిస్తారు. అప్పటినుంచి ప్రతి ఏటా ధన్వంతరి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు.జాతీయ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని త్యాగరాజస్వామి దేవస్థానం నందు ఆయుష్ శాఖ నంద్యాల మరియు ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో డా.యశోదర సీనియర్ మెడికల్ ఆఫీసర్, డా.ఐ.వి సుబ్రహ్మణ్యేశ్వర కుమార్ ఆనో రెక్టల్ సర్జన్, డా. బాలకృష్ణ, డా.పరమేశ్వర్ రెడ్డి, సిబ్బంది ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. అనంతరం ఆయుర్వేద వైద్యులకు, వాయిద్యకారులకు మరియు పెద్దలకు ఘనంగా సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తాదులందరికి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో యం. సుబ్రహ్మణ్యం (ఏఈ) ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, రామ మద్దయ్య (టిడిపి కౌన్సిలర్), యం.శీనయ్య ట్రెజరర్, నాగ పుల్లయ్య (ట్రెజరర్), బాంబే వెంకటేశ్వర్లు, శేఖర్, చిందుకూరు శ్రీనివాసులు, తిరుపతయ్య, జర్నలిస్ట్ పరదేశి సుబ్బయ్య, నాయీబ్రాహ్మణ బంధువులు, మిత్రులు, భక్తులు అధిక సంఖ్యలో అత్యంత భక్తి శ్రద్దలతో పాల్గొనడం జరిగింది.

# ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటాలకు సిద్ధం కండి.!

## -కార్యకర్తలు ప్రజలతో మమేకం కావాలి. -సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 29 : ఇంటి స్థలాలు సాధించేలా అర్హులైన లబ్ధిదారులతో సచివాలయ స్థాయిలో వినతిపత్రాలివ్వాలని, ప్రజా సమస్యలపై రాజిలేని పోరాటాలకు సిద్ధం కండని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు సిపిఐ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లా కౌన్సిల్ సమావేశం సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు మాట్లాడుతూ సీపీఐ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రానున్న రోజుల్లో జరగబోయే సిపిఐ శత జయంతి ఉత్సవాల జయప్రదం కోసం అందరు పనిచేయాలని, రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీని గ్రామీణ స్థాయి నుండి బలోపేతం చేయాలన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు దీటుగా సిపిఐ పార్టీని కూడా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.

అధికార, ప్రతిపక్ష పార్టీలకు దీటుగా సిపిఐ పార్టీ ఉండేలా నిర్మాణం పెంచుకోవాలన్నారు.

పార్టీ శాఖలను, ప్రజా సంఘాలను జిల్లా వ్యాప్తంగా విస్తృత పరిచేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని అనుసరించి పట్టణానికి రెండు సెట్లు, గ్రామాల్లో మూడు ఇవ్వాలని నవంబర్ 18 వ తేదీన సచివాలయ స్థాయిలో అర్హత కలిగిన పేదలతో అర్జీలిచ్చే ఆందోళనలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను అమలు చేసేలా సిపిఐ పార్టీ శ్రేణులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. గతంలో చంద్రబాబు కట్టించిన టిడ్ కో గృహాలు తక్షణమే లబ్ధిదారులకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.టిడ్కో గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు అవి అందజేసేలా సిపిఐ పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు.

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ

డిసెంబర్ 26 నాటికి సిపిఐ శత వసంతాల వేడుకలు చేసుకుంటుందని, అందుకు పార్టీ శ్రేణులు శతవసంతాలను ఘనంగా జరిగేలా కృషి చేయాలన్నారు. బలమైన పార్టీ నిర్మాణమే తక్షణ కర్తవ్యంగా సిపిఐ నాయకులు, కార్యకర్తలు భావించాలన్నారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు జిల్లా కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్, ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి పి సుంకయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కే. రాధాకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంగం జిల్లా కార్యదర్శి జి. సోమన్న, ఏఐవైఫ్ జిల్లా కార్యదర్శి జి. నాగరాముడు, ఏఐయస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఏ ధనుంజజయుడు, ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోట రాముడు, జిల్లా సమితి సభ్యులు సంజీవులు, రమేష్ బాబు, సుబ్బారెడ్డి, సామెల్, హరినాథ్, డి. శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, వై భార్గవ్, బాలకృష్ణ, ప్రతాప్, నరసింహులు, నారాయణ, జిలాని బాషా, ఆళ్లగడ్డ తాలూకా కార్యదర్శి కే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# నేర నివారణ,శాంతిభద్రతల పరిరక్షనే ధ్యేయంగా చర్యలు తీసుకోవాలి..!

**-ఆర్ధికంగా నష్టపోయిన బాధితుడికి సత్వర న్యాయం చేయాలి. -కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్.**

**-నంద్యాల జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన... కర్నూలు రేంజ్ డిఐజి, జిల్లా ఎస్పీ.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 29:
కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం వద్దకు రాగానే జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా , అడిషనల్ ఎస్పీ ఏన్ .యుగంధర్ బాబు పూల మొక్కలతో స్వాగతం పలికారు అనంతరం జిల్లా సాయుధ బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు.
అనంతరం నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు నేడు జిల్లాలోని నాలుగు సబ్ డివిజన్ ల డిఎస్పీలు, సిఐలు, ఎస్సై లతో కర్నూలు రేంజ్ డి ఐ జి డాక్టర్ కోయ ప్రవీణ్, నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సంధర్భంగా కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ మాట్లాడుతూ...
నంద్యాల జిల్లాలో నంద్యాల,ఆత్మకూరు,డోన్,ఆళ్లగడ్డ సబ్ డివిజన్ లో దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి సమీక్షించారు. సబ్ డివిజన్ ల వారీగా పోలీసుస్టేషన్ లలో కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకొని అందుబాటులోని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు పూర్తి చేసి చార్జి షీట్ ఫైల్ చేయ్యలని ఆదేశించారు.
నంద్యాల జిల్లాలోని ఫ్యాక్షన్ చరిత్ర కల్గిన గ్రామాలలో, పట్టణాలలో అల్లరి మూకలు, ఫ్యాక్షన్ చరిత్ర కలిగిన వారిపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలన్నారు.అవసరమైతే ముందస్తుగా బైండోవర్ చేస్తూ వారి ప్రవర్తన పై నిఘా ఉంచాలన్నారు. ఎలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైతే రౌడీషీట్ లు నమోదు చేయాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ,నేర నివారణ



దిశగా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. రాబరీ, డెకాయిటి మొదలగు గ్రేవ్ కేసుల పై దర్యాప్తులు పకడ్బందీగా ఉండి సాక్షాదారాలు నిరూపించి బాడితునికి న్యాయం జరిగేలా పోలీసు ప్రతిష్ట పెంచే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు . మహిళలపై జరిగే నేరాలు,ప్రాపర్టీ , ఛీటింగ్, కేసులలో ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించి బాదితునికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.
సైబర్ ఫ్రాడ్స్ కేసులలో నిందితులను ట్రేస్ చేయాలన్నారు. నిందితుల బ్యాంకు ఖాతాలలోని నగదును సీజ్ చేయాలన్నారు.రికవరీ చేసిన మొత్తాన్ని బాధితులకు అందజేయాలన్నారు.వీటిపై డిఎస్పీ స్ధాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవాలన్నారు. మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఘర్షణలు , గొడవలు జరగకుండా కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు.పోలీసుస్టేషన్ లను పరిశుభ్రంగా



ఉంచుకోవాలన్నారు. పోలీసుస్టేషన్ ఆశ్రయించే వారి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. నాటుసారా కాసే వారి పై కేసులు నమోదు చేయాలన్నారు. బెల్లం అమ్మే వారి పై కూడా కేసులు నమోదు చేయాలన్నారు.జాతీయ రహదారులలో మలుపుల వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు, విపత్తు నిర్వహణల పై , పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర శాఖల సమన్వయంతో పాఠశాల విద్యార్డులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.
జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ...
కర్నూలు రేంజ్ డిఐజి ఆదేశాలతో శాంతిభద్రతల పరిరక్షణకు,నేర నివారనకు గట్టి చర్యలు తీసుకుంటామన్నారు.
విధి నిర్వహణలో అలసత్వం వహించకుండ అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణ, నేర నివారణే ప్రథమ ధ్యేయంగా జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది పనిచేయాలన్నారు.వారికి అప్పగించిన విధులలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి ప్రతిభ పురస్కారాలు అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు.
విధుల్లో సబ్ డివిజన్ ల వారీగా ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులకు , సిబ్బంది కి ప్రశంసా పత్రాలు , రివార్డులు జిల్లా ఎస్పీ అందజేశారు.

**ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారి వివరాలు**

నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి .మల్లికార్జున గుప్తా,
సీసీస్ ఇన్స్పెక్టర్ పి .సురేశ్ కుమార్,
శ్రీశైలం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు
డోన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ భాషా
ఆర్మూడు రిజర్వ్ ఇన్స్పెక్టర్ మంజునాథ్
ఫింగర్ ప్రింట్ సబ్ ఇన్స్పెక్టర్ భరత్ ఆర్ఎస్ఐ దాదాపీరా



ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాసులు
సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ ఇబ్రహీం కానిస్టేబుల్ వెంకటేష్,
స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ శాంతిరెడ్డి మల్లికార్జున,
డోన్ రూరల్ కానిస్టేబుల్ సురేష్, టౌన్ కానిస్టేబుల్ హరి, అవుకు కానిస్టేబుల్ జిలాని
నందికొట్కూరు కానిస్టేబుల్ చిన్న చెన్నయ్య గారు పరశురాముడు
మొదలగు వారికి అప్పగించిన విధులలో ఉత్తమ ప్రతిభ కనపరచినందుకుగాను కర్నూల్ రేంజ్ డీఐజీ శ్రీ డాక్టర్ కోయ ప్రవీణ్ కుమార్ మరియు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కర్నూలు రేంజ్ డీఐజీ, జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఏన్, యుగంధర్ బాబు డిఎస్పీలు రామాంజినాయక్, శ్రీనివాసులు,రవికుమార్,ఏ ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు,ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# ప్రజా వినుతులను స్వీకరించిన మంత్రి బీసీ

ఆంధ్రప్రగతి బనగానపల్లె, అక్టోబరు 29:
నంద్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని రాష్ట్ర రోడ్లు %ఁ% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను మంత్రి స్వయంగా స్వీకరించడం జరిగింది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. బాధిత ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా ఆయా సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి



తీసుకెళ్తామని బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. మిగిలిన సమస్యలపై చర్చించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని మంత్రి తెలిపారు. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు, వృద్దులు,




యువకులు, వికలాంగులు తరలిరాగా.. వారి సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా సంతోషం వ్యక్తమైంది. అర్జీల స్వీకరణ కార్యక్రమానికి నంద్యాల జిల్లా వ్యాప్తంగా వచ్చిన పలువురు కార్యకర్తలు, నాయకులు ఈ సందర్భంగా మంత్రిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిసిన హెూంమంత్రి అనిత

**పలు అంశాలపై పవన్, అనిత చర్చలు**
**దీపావళి, ఏపీలో శాంతిభద్రతలు,**
**డయేరియా, బాంబు బెదిరింపులపై చర్చ**

అమరావతి, ఆంధ్రప్రగతి అక్టోబర్ 29:
ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనిత ఇవాళ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిశారు. దీపావళి నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏపీలో శాంతిభద్రతలు, భద్రతా ఏర్పాట్లు, విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో డయేరియా పరిస్థితులు, ఏపీలోనూ విమానాలకు, హెూటళ్లకు బాంబు బెదిరింపులు రావడం తదితర అంశాలపై పవన్ తో



అనిత చర్చించారు. దీపావళి సందర్భంగా అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున... 185 అగ్నిమాపక కేంద్రాలను అప్రమత్తం చేసినట్టు అనిత... పవన్ కు తెలియజేశారు. బాణసంచా అక్రమ తయారీపై 100, 101 నెంబర్లకు ఫోన్ చేయడం ద్వారా పోలీస్, ఫైర్ విభాగాలకు ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ స్పందిస్తూ... పర్యావరణానికి హాని కలిగించని బాణసంచాతో దీపావళి జరుపుకోవాలని అన్నారు. కోనసీమ జిల్లా మండపేట మండలంలో దీపావళి టపాసుల పేలుడు ఘటన వంటివి చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇక, గుర్ల గ్రామంలో డయేరియా అదుపులోకి వచ్చిందా? అని హెూంమంత్రి అనితను అడిగి పవన్ వివరాలు తెలుసుకున్నారు.

# పెట్రోల్ బంక్ డీలర్లకు కమీషన్ పెంపు...

**డీలర్ల కమిషన్ పెంపుతో పలు ప్రాంతాల్లో వినియోగదారులకూ ఊరట**

**దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో కాస్త తగ్గనున్న పెట్రోల్, డీజిల్ ధరలు**

**రేపటి నుంచి కమీషన్ పెంపు అమల్లోకి వస్తుందని వెల్లడి**

అమరావతి, ఆంధ్రప్రగతి అక్టోబర్ 29:
పెట్రోల్ బంక్ డీలర్లకు చమురు రంగ కంపెనీలు దీపావళికి ముందు తీపి కబురును అందించాయి. పెట్రోల్ బంక్ డీలర్లకు ఇచ్చే కమీషన్‌ను పెంచుతున్నట్లు ప్రకటించాయి. ఇది రేపటి నుంచి (అక్టోబర్ 30) నుంచి అమల్లోకి వస్తుందని




వెల్లడించాయి. డీలర్ల కమిషన్ పెంచితే పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు ఊరట దక్కనుంది. దేశంలోని పలు ప్రాంతాల్లో ఇంధన ధరలు తగ్గే అవకాశం ఉంటుంది. డీలర్లకు ఇచ్చే కమీషన్ పెంచినందు వల్ల వినియోగదారులపై అదనపు ప్రభావం పడదని స్పష్టం చేశాయి. కస్టమర్ సేవా ప్రమాణాలు పెంచేందుకు, రిటైల్ అవుట్‌లెట్‌లలో పని చేసే సిబ్బంది సంక్షేమాన్ని బలోపేతం చేసేందుకు ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ఈ నిర్ణయం వల్ల పలు ప్రాంతాల్లో రిటైల్ అమ్మకపు ధరలు తగ్గుతాయని పేర్కొంది.
వివిధ రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు రూ.2 అంతకంటే ఎక్కువగా తగ్గే అవకాశముంది. ఉదాహరణకు ఛత్తీస్‌గఢ్‌లోని పలు ప్రాంతాల్లో పెట్రోల్ ధర రూ.2.09 నుంచి రూ.2.70 వరకు, అరుణాచల్ ప్రదేశ్‌లో రూ.3.02 నుంచి రూ.3.96 వరకు, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, మిజోరాం, ఒడిశా రాష్ట్రాలలోనూ రూ.2 నుంచి రూ.4.69 వరకు తగ్గే అవకాశాలు ఉన్నాయి.

# గవర్నర్ నజీర్‌తో సిఎం చంద్రబాబు భేటీ

**అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలపై చర్చ**
**దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బాబు**

విజయవాడ ఆంధ్రప్రగతి అక్టోబర్ 29:
బడ్జెట్ సమావేశాలపై సిఎం చంద్రాబు గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు వివరించినట్లు సమాచారం. బుధవారం జరగబోయే అసెంబ్లీ సమావేశాల కార్యచరణ గురించి గవర్నర్‌కు సిఎం చంద్రబాబు వివరించినట్లు సమాచారం. అలాగే బడ్జెట్ సమావేశాలకు హాజరుకావాలంటూ గవర్నర్‌ను సీఎం



చంద్రబాబు కోరినట్లు సమాచారం.గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం సాయంత్రం రాజ్‌భవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు సీఎం చంద్రబాబు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీ సమావేశాలతోపాటు రాష్ట్రంలో శాంతి భద్రతలపై గవర్నర్ జస్టిస్ నజీర్‌కు సీఎం వివరించినట్లు తెలుస్తుంది.గత సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టలేదన్న సంగతి అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. అలాగే బడ్జెట్‌లో పొందుపరిచిన అంశాలను సైతం ఈ సందర్భంగా గవర్నర్‌కు సీఎం చంద్రబాబు వివరించినట్లు సమాచారం. అదే విధంగా ఇటీవల రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పరిణామాలను సైతం సీఎం హోదాలో చంద్రబాబు.. గవర్నర్‌కు వివరించారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, అందుకు సంబంధించిన కేసులపై తీవ్ర రాజకీయ దుమారం రేగుతుంది. ఆ క్రమంలో నిందితులను అరెస్ట్ చేసిన అంశాలతోపాటు చట్టపరంగా వారిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను సైతం గవర్నర్‌కు సీఎం చంద్రబాబు వివరించారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కానీ.. ఆయన పార్టీ ఎమ్మెల్యేలు కానీ ఈ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా? అనే సందేహం సర్వత్ర వ్యక్తమవుతుంది. ఈ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకూడదని వైసీపీ నిర్ణయించినట్లు ఓ చర్చ నడుస్తుంది. ఈ అంశాలన్నింటిపై కూడా గవర్నర్‌తో సీఎం చంద్రబాబు చర్చించారని తెలుస్తుంది.

# పివి సింధుకు కేటాయించిన స్థలంపై వివాదం

**దానిని కాలేజీకే ఇవ్వాలని స్థానికుల పట్టు**

విశాఖపట్నం, ఆంధ్రప్రగతి అక్టోబర్ 29:
విశాఖ నగరంలో బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధుకు కేటాయించిన స్థలం వ్యవహారంలో వివాదం చోటు చేసుకుంది. బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు అకాడమీ, స్పోర్ట్స్ స్కూల్‌కు గత ప్రభుత్వం తోటగురువులో స్థలాన్ని కేటాయించింది. అయితే ఆ స్థలంపై ప్రస్తుతం స్థానికులు ఆందోళనకు దిగారు. ఆ స్థలంలో జూనియర్ కాలేజ్ నిర్మించాలంటూ వారు నిరసనకు దిగారు. జూనియర్ కాలేజ్ కేటాయించాలంటూ ప్రభుత్వాన్ని ఇప్పటికే పలుమార్లు స్థానికులు కోరారు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం, ఇటు బ్మాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ఎలా స్పందిస్తారో చూడాలి. 2021, జూన్‌లో అప్పటి జగన్ ప్రభుత్వం పీవీ సింధుకు విశాఖలో రెండు ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. విశాఖలో బ్యాడ్మింటన్ అకాడమీ, స్పోట్స్ర స్కూల్ ఏర్పాటు చేసేందుకు గాను పీవీ సింధుకు ప్రభుత్వం భూమిని కేటాయించింది.

# టెట్ ఫైనల్ కీ విడుదల

అమరావతి, ఆంధ్రప్రగతి అక్టోబర్ 29:
ఏపీలో ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు సంబంధించిన ఫైనల్ కీ ని పాఠశాల విద్యాశాఖ మంగళవారం రాత్రి విడుదల చేసింది. వెబ్‌సైట్‌లో టెట్ ఫైనల్ కీ ఉంటుందని సంబంధిత అధికారులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 3 నుంచి 21వ తేదీ వరకు టెట్ పరీక్షలను నిర్వహించింది. అభ్యర్థుల అభ్యంతరాలను పరిశీలించిన తరువాత తుది కీ ని విడుదల చేసినట్లు ప్రకటించారు. టెట్‌కు మొత్తం 4,27,300 మంది దరఖాస్తు చేసుకోగా 3,68,661 మంది పరీక్షలకు హాజరయ్యారు.నవంబర్ 2న ఫలితాలను విద్యాశాఖ షెడ్యూల్ ప్రకారం ప్రకటించే అవకాశాలున్నాయి. నవంబర్ మొదటివారంలో మెగా డీఎస్సీ-2024 నోటిఫికేషన్ ఇవ్వాలని విద్యాశాఖ యోచిస్తోంది. డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయనున్నారు.